17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గురువారం 16 నవంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# గ్రహణ మొర్రి చిన్నారులకు ఉచితం ఆపరేషన్లు...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాల్లో గ్రహణమొర్రి, గ్రహణశూలతో బాధపడుతున్న విద్యార్థులకు తెలంగాణ సమగ్రశిక్ష అభియాయన్ సహకారంతో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి హైదరాబాద్వారి సౌజన్యంతో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్యాంసున్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6 నెలల నుంచి 18 ఏళ్లలోపు వయస్సు గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బాధితులు ఎవరైనా వారి పేర్లను మండల విద్య వనరుల కేంద్ర (ఎంఆర్సీ) నందు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈవో కోరారు. వివరాలకు కే పిచ్చయ్య 9989078741, రవికుమార్ 8919088797 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో) :** ఎన్నికల్లో కీలక దశకు చేరుకున్నట్లు, విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెబ్ కాస్టింగ్, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పంచాయితీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులతో,

మిగతా 2లో

# మరోమారు సేవచేసే అవకాశం కల్పించాలి....

◆ పాలేరును సస్యశ్యామలం చేసిన సీఎం కేసీఆర్..... ◆ ఎమ్మెల్యే కందాల.....





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... .**ఈ నెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది కారు గుర్తుకు ఓటువేసి గెలిపించి,అత్యధిక మెజార్టీతో గెలించి, నాకు పాలేరులో మరోమారు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కోరారు.బుధవారం లింగిరాం తండా, జుజ్జుల్ రావుపేట, గురువాయిగూడెం, మల్లాయిగూడెం, గోర్లెపాడు తండా, పెరికసింగారం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అయన మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద కొద్ది ప్రాంతం తప్పితే గతంలో సాగునీటి కొరతతో అనేక ఇబ్బంది పడేవారానికి, సీఎం కేసీఆర్ పాలనలో భక్తరామదాసు నీటితో ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడిపోసి నిండుకుండను తలపిస్తున్నాయని ఫలితంగా అంగుళం భూమి కూడా ఖాళీ లేకుండా రెండుపంటలు పుష్కళంగా పండుతున్నాయని చెప్పారు. అదే విధంగా 24 గంటల విద్యుత్ తో రైతులు రాజులా బ్రతుకుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.రానున్న కాలంలో

మిగతా 2లో

# హస్తం మనందరి నేస్తం

**- కాంగ్రెస్ స్కీం లు కావాలా? - కెసిఆర్ స్కాంలు కావాలా?**

**- ప్రచార సభలో రాగమయి**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–** హస్తం మనందరి నేస్తం అని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి తమ శ్రేణులతో కలిసి మంగళవారం మండలంలో జోరుగా ఉషారుగా ప్రచారం నిర్వహించారు.సభలు,సమావేశాలు,చేరికలతో అలసట లేకుండా రాత్రి సమయం వరకు ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు కోలాటాలతో,డప్పు వాయిద్యాలతో,బాణసంచా పేలుళ్లతో ప్రచారం హోరెత్తింది. మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో

మిగతా 2లో

# అప్పల నరసింహపురంలో కందాళ గెలుపును కోరుతూ ఇంటింటా ప్రచారం

**ప్రతి ఒక్కరూ కందాళ కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి**

**బి ఆర్ ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి పెద్ద కుమార్తె దీపికా రెడ్డి**



# మనదంతా ఒక్కటే గ్రూపు. అదే కాంగ్రెస్ గ్రూపు

**-ఐక్యంగా పనిచేసే కాంగ్రెస్ జెండా ఎగురు వేద్దాం**

**- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మన మధ్య గ్రూపులు లేవని మనదంతా ఒకటే గ్రూప్ అని అది కాంగ్రెస్ గ్రూపు మాత్రమేనన్నారు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బుధవారం కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 5 మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో

# ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు చేరుకున్నట్లు, వారు పర్యవేక్షణ చేపడుతున్నట్లు, నివేదికల సమర్పణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన కు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా పోలింగ్ కేంద్రాల ప్రహారి గోడలకు పెయింటింగ్ లు వేయాలని, ప్రహారి లేనిచోట, వెంటనే నిర్మాణం చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని, మోడల్ పోలింగ్ కేంద్రంగా భావించి, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో భాగంగా పోలింగ్ కేంద్రం వద్ద సిసి కెమెరా ల ఏర్పాటు సమయంలో సంబంధిత సెక్టోరల్ అధికారి ఉండి, పోలింగ్ కేంద్రం లొకేషన్ బట్టి, కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లతో పాటు, 190 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెబ్ కాస్టింగ్ సిబ్బందిని ర్యా%శీ%డమైజేషన్ చేసి, కేటాయించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పవర్ సప్లయ్, రన్నింగ్ వాటర్, సదుపాయాలు ఉండాలన్నారు. గురువారం నుండి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ ప్రారంభించి, ఈ నెల 20 లోగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ సమాచార స్లిప్పులు సంబంధిత ఓటర్లకు మాత్రమే అందజేయాలని, ఇతరులకు ఇవ్వకూడదని ఆయన అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల జాబితా పార్టీల నుండి తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పు పంపిణీతో పాటు, సి విజిల్ యాప్ కు సంబంధించిన పోస్టర్, ఓటర్ గైడ్ అందజేయాలన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, లొకేషన్ మారిన కేంద్రాల విషయమై ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రి వచ్చినట్లు, అది అందజేస్తామని, వీటితోపాటు పర్సనల్ వెల్ఫర్ కిట్ అందజేస్తామని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏఎన్ఎం, ఆశా లను అత్యవసర మందులతో సిద్ధంగా ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది 2వ ర్యా%శీ%డమైజేషన్ పూర్తయినట్లు, నియోజకవర్గాలకు టీముల ఏర్పాటు జరిగినట్లు ఆయన తెలిపారు. 21, 22, 23 వ తేదీల్లో 2వ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో మహిళా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ పిదప, గుర్తుల కేటాయింపు చేసి, రాజకీయ పార్టీలతో ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సమావేశం నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల కొరకు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుచేసి, రిజర్వ్ పీవో, ఏపీవో లను కేటాయించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయమై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫారం 12డి రిజెక్ట్ చేస్తే, అట్టి విషయాన్ని అభ్యర్థికి తెలుపాలన్నారు. సెక్టోరల్ అధికారులు హెూమ్ ఓటింగ్ పై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఈ నెల 29, 30, డిసెంబర్ 1 వ తేదీల్లో ఇవిఎం కమీషనింగ్, పోల్ డే, పోల్ డే మరుసటి రోజు అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, ఎస్ఇ చంద్రమౌళి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఎస్ఇ ట్రాన్స్కో సురేందర్, డిఆర్డీవో విద్యాచందన, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మీషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనదంతా ఒక్కటే గ్రూపు. అదే కాంగ్రెస్ గ్రూపు

కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం అందరూ కష్ట పడి పనిచేసి, భారీ మెజారిటీ సాధించేలా కృషి చేయాలన్నారు. 5 మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన సమన్వయ కమిటీ లు వేసి, అందరిని కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చెయ్యాలన్నారు. త్వరలో తాను కూడా సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## -జిలా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య బ్యూరో) :** స్వేచ్ఛ, న్యాయబద్ధ, ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నిఘా కళ్ళు, వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 1456 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటుచేసి, వెబ్ కాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా, ఎప్పటికప్పుడు పోలింగ్ సరళితో పాటు, నిరంతర పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వెబ్ కాస్టింగ్ తో తక్షణ స్పందన, చర్యలకు అవకాశం కలుగుతుందని, డబ్బు, మద్యం పంపిణీ చేసే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో అక్రమాల అడ్డుకట్టకు వెబ్ కాస్టింగ్ దోహదపడుతుందన్నారు. వీడియో రికార్డింగ్ ద్వారా



నిందితుల గుర్తింపు, చర్యలకు చేపట్టవచ్చన్నారు. వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో అధికారులు నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తారన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.







# ముదిగొండ మండలం గంధసిరి మున్నేరు నుంచి పట్టపగలు దర్జాగా ఇసుక దందా

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:** ముదిగొండ మండలంలో ఇసుక అక్రమ రవాణా నిత్యం ట్రాక్టర్లు రయ్ రయ్ అని దూసుకు పోతున్నాయి. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువైయ్యాడు. ఎలాంటి అనుమతులు లేకుండా గంధసిరి, పెద్దమండవ మున్నేరు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఆగని అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాల్సిన అధికారులే చోద్యంచూస్తూ ఉండటం గమనార్హం ట్రాక్టర్లకు నెంబర్ లేకుండానే పట్టపగలు ఇసుక అక్రమ రవాణా చేపడుతున్న ఇసుక మాఫియా. దీంతో మైనింగ్, రెవెన్యూ, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలొస్తున్నాయి. పలువురు అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అరకొర దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

# మరోమారు సేవచేసే అవకాశం కల్పించాలి....

మరింత మెరుగుగా దేశంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతాయని వివరించారు. రానున్న జూన్ చివరి నాటికీ అన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో మట్టి రోడ్డు అనేదే లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం చెప్పాడుతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంను పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టి అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.ఎన్నికలు వస్తు ఉంటాయి, కానీ ప్రజా సేవకు అంకితమై పని చేసే వారు ఎవరని గుర్తు ఎరిగి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచారంలో కళాకారుల డప్పు చప్పులు, కోలాట నృత్యాలు, బాణా సంచా శబ్దాలతో వందలాది మంది కొలహాలంతో మార్మోగింది. ఈ ప్రచారంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్,వైరా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం కోఆర్డినేటర్ చంద్రావతి, టి జీవన్ కుమార్, జెడ్పీటీసీ ఇంటూరి బేబీ శేఖర్,ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ నాయక్, ఎంపీటీసీ భారీ తిరుపతమ్మ మల్సూరు, మోదుగు వీరభద్రం, సర్పంచ్ లు భానోత్ నాగేశ్వర్ రావు, మందడి పద్మ, వెంకట్ రెడ్డి కుంభం రమణ, భానోత్ సరస్వతి, మాజీ బి ఆర్ఎస్అధ్యక్షులు చాట్ల పరశురాం ,రమేష్ సోషల్ మీడియా అధ్యక్షులు వడిత్యా బాలకృష్ణ పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హస్తం మనందరి నేస్తం

కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ నల్లబోతు పద్మ,రామారావు దంపతులతో పాటు, మాజీ ఎంపీటీసీ కంభంపాటి కృష్ణమూర్తి,గ్రామ మాజీ సర్పంచ్ యరమల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు సుమారు నాలుగు వందల కుటుంబాల వారు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గ్రామములో ఏర్పాటు చేసిన ప్రచార సభలో రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఉచిత విద్య, రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆమె అన్నారు.అంతేకాకుండా ప్రతిపల్లెలో పేదవాడికి ఇల్లు కట్టించింది ఎస్సీ సబ్ ప్లాన్ తో పాటు, ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆమె గుర్తు చేశారు. బంగారు తెలంగాణ చేస్తాడని కెసిఆర్ ని అమ్మి రాష్ట్రం కెసిఆర్ చేతిలో పెడితే దళితున్ని సీఎం చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయడమే కాకుండా, కాళ్లేశ్వరం తో లక్షల కోట్లు కాజేచేశారని,ఇంటికో ఉద్యోగం ఇస్తానని, ప్రశ్న పత్రాల లీకులతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాటాటమే కాకుండా, రైతు రుణమాఫీ చేస్తానని రైతులతో,బీసీ బందు పేరుతో బీసీలను మోసం చేశాడని ఆమె అన్నారు. కెసిఆర్ చేసిన మోసాలు చెప్పాలంటే 24 గంటల సమయం సరిపోదు అని ఆమె అన్నారు.అందుకే సబండ వర్గాలను సంరక్షించే కాంగ్రెస్ స్కీములు కావాలో.. లేక కెసిఆర్ స్కాములు కావాలో ప్రజలే నిర్ణయించుకుని తమ విలువైన ఓటు ముద్రను హస్తం గుర్తుపై వేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పల నరసింహపురంలో కందాళ గెలుపును కోరుతూ ఇంటింటా ప్రచారం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అప్పల నరసింహపురం గ్రామంలో పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కోరుతూ పెద్ద కుమార్తె దీపికా రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా తండ్రి కందాలను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలుపు సహకరించాలని ప్రజలను కోరారు.కందాలను పాలేరులో గెలిపిస్తే పాలేరు ప్రజలకు పాలేరుగా పనిచేస్తాడని చెప్పారు. కెసిఆర్ ఎన్నికలలో ప్రకటించిన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. పేదలకు అండగా ఉండే బీర్ఎస్ పార్టీ తెలంగాణలో మూడోసారి గెలిసి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు, నాయకులు,కార్యకర్తలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు

### – ఏన్కూర్‌లో చెక్ పోస్ట్ తనిఖీ





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏన్కూర్ పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఎన్నికల పరిశీలకులు ఖానా రా%శీ% తనిఖీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏన్కూరు, టిఎల్ పేట, బిఆర్ పురం, బి ఎన్ తండా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు డిఈ నవీన్ కుమార్,ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ,ఎస్సై బాధావత్ రవి,ఏవో నరసింహారావు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జనసేన విస్తృత ప్రచారం





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):
మండలంలో వైరా నియోజకవర్గ ఉమ్మడి బిజెపి, జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంపత్ నాయక్ ప్రచారం నిర్వహించారు. టిఎల్ పేట, లచ్చగూడెం, బి ఆర్ పురం, రాజలిం గాల, తిమ్మారావుపేట,ఎర్రబోడు తండా, రాయమాదారం, ఏన్కూర్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తొలుత టిఎల్ పేట దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బిజెపి జనసేన నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, భూక్య శ్యాం సుందర్ నాయక్ , నల్లబోతుల రమేష్, కొవ్వూరి నాగేశ్వరరావు, నరకుళ్ళ వెంకటేశ్వర్లు, బొగ్గారపు శివకృష్ణ,బోల్లి వెంకటేశ్వర్లు,పాశం భరత్,రెంటపల్లి నారాయణ, కొవ్వూరి మహేష్,రాజేందర్, వీరభద్రం, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ యస్‌లో చేరిన 150 కుటుంబాలు

**-వైరా మున్సిపాలిటీ 8 వార్డు లో కాంగ్రెస్ నుండి 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక**

**-ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక**

**-పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించినా మదన్ లాల్**



వైరాసూర్యమేజర్ న్యూస్‌ః
వైరా మున్సిపాలిటీ పరిధిలో 8 వార్డు లో యంద్రతి గోపాలరావు, శ్యామ్ సన్ ,యంద్రతి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరారు వైరా లో ఖమ్మం ఆటో అడ్డ ఓనర్లు డ్రైవర్లు 100 మంది మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ లో చేరారు. వారికి కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చూసి బీఆర్ యస్ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి అందుబాటులో ఉంటను అన్నారు,కార్మికులు అభివృద్ధి కీ పెద్ద పీట వేస్తుంది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన జనం

### -కేరింతలతో, కోలటలతో తిలకం దిద్ది ఘన స్వాగతం పలికినారు.





ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-
ఈ సందర్భంగా కోలాటాలతో, డిజేలతో జై కెసిఆర్, జై లింగాల నినాదాలతో ముదిగొండ మండలం గ్రామాలలో మారుమోగింది. ప్రజల ఆదరణ, ఆప్యాయతను, జన సమూహాన్ని చూసిన అభ్యర్థి లింగాల కమల్ రాజు చిరునవ్వుతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిరుమర్రి, మల్లన్నపాలెం పమ్మి గంధసిరి పెద్దమండవ గ్రామస్తులందరూ లింగాల కమల్ రాజు గెలుపు ముదిగొండ మండలం నుండి మొదలవుతుందని ఇది ప్రచార యాత్ర కాదని, గెలుపు యాత్ర అని అన్నారు. ఇంతటి స్వాగతం పలికిన గ్రామ ప్రజలందరికీ లింగాల కమల రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలెవరూ నమ్మడం లేదు కాబట్టే ఆరు గ్యారెంటీ హామీలు అంటున్నారు.ముదిగొండ మండలం చిరుమర్రి, పమ్మి, మలన్నపాలెం, గంధసిరి గ్రామాల్లో కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు భట్టి పోరాటం చేస్తే దళిత బంధు వచ్చిందంటూ మాట్లాడానికి బట్టికి సిగ్గు ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి లింగాల ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ బట్టి విక్రమార్క ఆరాటం పోరాటం కేవలం మధిర ప్రజల ఓట్లతో గెలిచి వారిని మోసం చేసి రాజకీయ లబ్ధి పొందటమేనన్నారు. బట్టిని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మధిర ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసింది శూన్యమని ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నాకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భట్టి పోరాటం చేస్తే కెసిఆర్ భయపడతాడా ఈయన పోరాటం వల్ల దళిత బంధు వచ్చిందంటూ మాట్లాడడానికి సిగ్గుండాలని.. ఎక్కడ చేసిండు భట్టి పోరాటం ఆయన ఎక్కడైనా జెండా పట్టుకుని ధర్నా చేశాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలేవరు నమ్మడం లేదు కాబట్టే ఆరు గ్యారెంటీ హామీలు అంటున్నారని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయటం ఖాయమన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, రెట్టింపు ఆసరా పెన్షన్ లాంటి సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసిఆర్ గారిదని అలాంటి కెసిఆర్ గారికి ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి మద్దతుగా నిలవాలి అన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోడు సాగుదారులు, రైతులకు కొండంత అండ ఎర్రజెండా

**-అమ్ముడు పోయే సరుకుకు ఓట్లు వేయుద్దు.**

**-పేద ప్రజల తరపున పోరాడే వారికి ఓటు వేయండి**

**-బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి**

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**





వైరాసూరియమేజర్ న్యూస్‌ః
నాటి నుంచి నేటి వరకు పోడు సాగుదారులు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని, అవకాశవాద రాజకీయాలు చేస్తూ పార్టీలు మారే అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. బుధవారం మండల పరిధిలోని జింకలగూడెం, రెబ్బవరం, ఖానాపురం, గొల్లపూడి, పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలు, రైతులు, బుడుగు బలహీన వర్గాల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వం చేసే అవినీతి, అక్రమాలను బయటపెట్టి ప్రశ్నిస్తారని భయపడి కమ్యూనిస్టులను గెలవకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో వచ్చి ఓట్లు అడిగే వారి గురించి విజ్ఞతతో ఆలోచించాలని, ఎవరికి ఓటు వేస్తే భద్రంగా ఉంటుందో, ఓటు విలువ, గౌరవం పెరుగుతుందో వారికి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని, అవినీతి, దోపిడీ చేసి సంపాదించిన డబ్బులు పెట్టి ఓట్లు కొనుక్కొని, ఎమ్మెల్యే పదవిని అమ్ముకునే వారికి ఓట్లు వేయొద్దని, బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ గతంలో వైరాలో గెలిచిన ఎమ్మెల్యేలు ఏ పార్టీ తరఫున గెలిచారో, ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆలోచించి ఓట్లు వేయాలని, ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా గెలిపించిన ప్రజలను మోసం చేసి కారు ఎక్కి ప్రగతి భవనం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వైరా మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క కొత్త రేషన్ కార్డు, ఒక్క ఆసరా పించన్లు ఇవ్వలేదని విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు పోడు సాగుదారులు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని, భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉన్నదని, పోడు రైతుల హక్కుల కోసం చర్లపల్లి జైలులో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని తెలిపారు. కమ్యూనిస్టు, అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ప్రజలు ఆలోచించాలి స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని, ప్రజా సంక్షేమం కోసం సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పారుపల్లి ఝాన్సీ, మండల నాయకులు బాజోజు రమణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహనరావు, వనమా చిన్న సత్యనారాయణ, జెర్రిపోతుల పుష్పరాజ్యం, షేక్ షైనాబి, తాళ్లూరు నాగేశ్వరరావు, సామినేని బాబు, తూము సుధాకర్, పరుచూరి గోపి, దొంతెబోయిన గంటమ్మ, షేక్ బిలాల్, షేక్ మజీద్, మజీద్ బి, ఫాతిమా, రెహానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల బాధలు పట్టని బీఆర్ఎస్,కాంగ్రెస్ లను ఓడించండి

**-సిపిఎం రాష్ట్ర నేత మూడ్ శోభన్**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15) నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) గెలుపుతో ప్రజాపోరాటాలకు బలంను ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. బుధవారం కారేపల్లిలో మండలకమిటీ సమావేశం ఉసిరికాయల పల్లిసర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షతన జరిగింది.ఈసమావేశంలో మూడు శోభన్ మాట్లాడుతూ పేదలు సమస్యలు, బాధలు పట్టని బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారతారన్నారు. ప్రజల పక్షాల,పేదల సమస్యలు,హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న వైరా సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలిపించటం ద్వారా పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు .సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు పోరాట చరిత్ర ఉందని,పోడు, అనేక ప్రజాసమస్యల పై నిరంతరం పోరాటాలు చేసి జైలు,ప్రభుత్వ నిర్భాంధాలను ఎదుర్కొన్నారన్నారు. పేదల కోసం జైలుకెళ్ళిన నాయకుడిని గెలిపించుకోవటం ఎంత్కెనా అవసం మన్నారు. నియోజవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే ఆ ఓటును టోకుగా అమ్ముకుంటారని విమర్శించారు.ఓటు విలువ తెలుసుకోని మన కోసం పోరాడే సీపీఎం గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు దాసరి మల్లయ్య, వజ్జా రామారావు, కే.ఉమావతి, వల్లభినేని మురళి,భూక్యా లక్ష్మన్, ముండ్ల ఏకాంబరం,గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభి గ్రామంలో మైనారిటీ సెల్ సమావేశం జరిగింది

**-ఈ సమావేశానికి మండల మైనారిటీ సెల్ చైర్మన్ గుడ్ సాహెబ్ అధ్యక్షత**

**-ముఖ్య అతిధులుగా బి - బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు**

**-మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అజ్గర్**



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనారిటిలు అందరూ కాంగ్రెస్స్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి అని ,కాంగ్రెస్స్ పార్టీ ద్వారానే మైనారిటీలకు న్యాయం జరుగుతుంది.అని పేర్కొన్నారు .ముస్లిం సోదరులకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచిన్న ఘనత ఒక్క కాంగ్రెస్స్ పార్టీ కే దక్కుతుంది అనీ, వక్ఫ్ బోర్డ్ భూములు ఇప్పుడు ప్రభుత్వ పెద్ద ఆక్రమణ చేసుకుంటుంటే కాంగ్రెస్స్ ఆ భూములు కాపాడి, మైనారిటీ స్కాలర్ షిప్స్ ఇచ్చి మైనారిటీ వర్గాల జీవితాలలో వెలుగులు నింపింది అనీ తెలిపారు.అటు రాష్టంలో ఇటు మధిర లో భట్టి విక్రమార్క మైనారిటీ లకు తోడు ఉన్నారు. అని అందుకే వారి గెలుపు కోసం మనం అందరం కలిసి పని చేయాలి అనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పుల్ సాహెబ్ , నాగులమీరా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సుబిక్షం

**-కాంగ్రెస్ మాటలు నమ్మితే జీవితాలు ఆగమే**

**-నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం కలిపించండి**

**-ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమం**

**-వైరా మండల ప్రచారంలో బాణోత్ మదన్ లాల్**



వైరాసూర్యమేజర్ న్యూస్ః

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉందని వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. బుధవారం వైరా మండలం పాలడుగు, వల్లపురం ,అష్ణగుర్తి, గొల్లేనపహాడ్, గొల్లపూడి ,రెబ్బవరం ,తాటిపూడి, జంకలగూడెం, కోష్టాల, వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో వైరా నియోజకవర్గ బి ర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మదన్ లాల్ కి పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు ,మహిళలు హారతులు పలికి నుదుట తిలకం దిద్దినారు, వైరా నియోజకవర్గానికి మదన్ అన్న గెలుపు మాకెంతో మలుపుని అని నినాదాలు చేశారు. అనంతరం పలుచోట్ల మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత పాలకుల పాలనలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వారి ప్రాంతాల అభివృద్ధి కోసం వెంపర్లాడేరే తప్ప తెలంగాణ ప్రజల బాగోగులు పట్టించుకోలేదని అన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీరు అందించకుండా ఎంతో ఇబ్బంది గురి చేశారని ,కరెంటు సమయపాలన లేకుండా కోతలు విధించారని ,కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది, ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందని 24 గంటల కరెంటు సరఫరా జరుగుతుంది అన్నారు. గత పాలకుల పాలనలో పొలాలకు నీరు పెట్టుకోవడానికి రోజుల తరబడి పొలాల వద్ద కాపలాలు ఉన్న సందర్భాలు ఉన్నాయని ,కానీ బీఆర్ఎస్ పాలనలో ఏ రైతు పొలాల వద్ద పడికాపులు కాయటం లేదన్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తున్న ఘనత ఒక కేసీఆర్కే దక్కింది అన్నారు .దేశ చరిత్రలో మిషన్ భగీరథ లాంటి పథకం ఏ ప్రభుత్వం పెట్టలేదని ఆయన అన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి భవిష్యత్తులో ఎలాంటి పాలన బాగుంటుంది ఎలాంటి వారు మనకు ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతూ ఆలోచించండి నిత్యం ప్రజల్లో ఉండి మీలో ఒకడిగా ఉంటూ మీ ప్రాంతాల్లో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ మీకు అండగా ఉన్నానని కేసీఆర్ ఆశీస్సులతో మరోసారి వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీస్సులు చల్లని దీవెనలతో నా కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలన అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే జీవితాలు ఆగమేనని అన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. చిన్నచిన్న గ్రామాలను తండాలను దళిత కాలనీలను గ్రామ పంచాయతీలుగా చేసి వాటి రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది, ప్రతి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్ అందించి త్రాగునీటి ట్యాంకర్ ను అందించడం కూడా జరిగిందన్నారు. దళిత బంధు ,రైతు బీమా,రైతు బంద్, కేసిఆర్ కిట్, బీసీ బంద్ ,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ,ఆసరా పింఛన్లు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమం అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మరింత సంక్షేమ అందించేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో కెసిఆర్ బీమా ఇంటికి ధీమా పేరుతో 5 లక్షల రూపాయలు, అన్నపూర్ణ పథకం ద్వారా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడం, పింఛన్లు పెంపుదల ,రైతుబంధు 12000 నుంచి 16 వేల వరకు పెంపు, ప్రతి నియోజకవర్గంలో గురుకులాల ఏర్పాటు ,15 లక్షల రూపాయలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష, ప్రతి మహిళలకు ప్రతి నెల 3000 అందించేందుకు సౌభాగ్య లక్ష్మి పథకం ,400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ,ప్రతి మండలంలో మహిళా సమైకులకు సొంత భవనం నిర్మించడంతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ మీ ముందుకు తీసుకురాబోతున్నారు అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి మభ్యపెట్టే నాయకులను నమ్మకండి ,నిరంతరం మీకు అందుబాటులో ఉండి అండగా ఉండే నాయకుడిని ఎన్నుకోండి అని అన్నారు, మరోసారి మీ అందరి ఆశీర్వాదంతో కారు గుర్తుపై ఓటు వేసి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవా చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ ,బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దుల రవి ,మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్ రావు, పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎం.ఎల్.ఏ గా ఏనాడు అధికార దర్పం ప్రదర్శించలేదు

**- తనని కలవటానికి అడ్డుగోడలు లేవు**

**- 15 ఏండ్లుగా మీలో ఒకడిగా ఉన్న.ఎం.ఎల్.ఏ సండ్ర**

**-సండ్రకు అండగా ఉంటాను**

**- పేదల అభ్యున్నతికే కే.సి.ఆర్ కృషి బండి**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ఎం.ఎల్.ఏ గా తాను ఏనాడూ అధికార దర్పం ప్రదర్శించలేదని శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం సత్తుపల్లి ,వేంసూరు మండలాలలో సండ్ర, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నిక ప్రచారానికి వచ్చిన సండ్ర, బండి లకు తుమ్మూరు, దుద్దేపూడి ,కందుకూరు, వెంకటాపురం గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ 15 ఏళ్లుగా మీలో ఒకడిగా నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్నానని, పదవులను అడ్డం పెట్టుకునీ, ఎవరిపైన అక్రమ కేసులు పెట్టి వేధించలేదన్నారు. తనని కలవడానికి అడ్డుగోడలు లేవని, చెట్టు కింద కూర్చుని ప్రజలతో మాట్లాడే వ్యక్తిని తానన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే సత్తుపల్లి నుంచి తనకు ప్రత్యేక గౌరవం దక్కుతుందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, మనకోసం పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ సండ్రకి తోడుగా నేనున్నానని, ఇద్దరం కలిసి సత్తుపల్లి అభివృద్ధికి పాటుపడతామన్నారు. రానున్న ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం సీతారామ ప్రాజెక్టు పూర్తయి ఖమ్మం జిల్లా బంగారుమయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంబూరు, దుద్దేపూడి, కందుకూరు, వెంకటాపురం గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులుకార్యకర్తలుభారీసంఖ్యలో హాజరయ్యారు.

# మా పాపను ఆదుకోండి...!

-పసిప్రాయంలోనే షుగర్ వ్యాధితో అల్లాడుతున్న చిన్నారి

-ఆర్థిక వ్యవస్థతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు

-కూతురి వైద్యం కోసం దాతల వైపు ఎదురుచూపులు





**కల్లూరు నవంబర్ 15(సూర్య న్యూస్):**

అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారి. అల్లారు ముద్దుగా ఆడుకోవలసిన పసిప్రాయం. తనకు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. నీరసంతో నడవలేక మంచానికే పరిమితమైన వైనం. ఉన్నట్టుండి తన కూతురు ఆరోగ్యం క్షీణించిపోవడంతో భయాందోళనలతో హాస్పిటల్ వైపు పరుగులు పెట్టిన తల్లిదండ్రులు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీకి చెందిన నల్లగట్ల ప్రభాకర్, రమ్య దంపతుల కూతురు నదియ గత ఐదు నెలల క్రితం ఆరోగ్యవంతంగా అందరి పిల్లల ఆడుకుంటూ తిరిగేదని, ఉన్నట్టుండి రోజు రోజుకి ఆరోగ్యం క్షీణించి బక్కచిక్కిపోవడంతో ఏమైందోనని హాస్పిటల్ కి తీసుకెళ్లామని అక్కడ డాక్టర్లు చెప్పిన విషయంతో దిగ్భ్రాంతికి గురయ్యామని తల్లిదండ్రులు తెలియజేశారు. ఆరు సంవత్సరాల పాపకి 600 షుగర్ ఉందంటే దాదాపు కోమలోకి వెళ్లే స్థితి. ఏకంగా ఇన్సులిన్ వాడే స్టేజి. అసలే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం వారిది. పొట్టకూటికోసం చంటి పిల్లలను చంకన వేసుకొని హైదరాబాదులో రోజువారి కూలి పనులు చేసుకుంటున్నారు.తమ బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో కూలి చేసి దాచుకున్న డబ్బులు, తెలిసిన వారి దగ్గర చేసిన అప్పుతో వైద్యం చేయించారు. రెండు లక్షల పైనే ఖర్చు చేసినప్పటికీ కూతురి ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో హైదరాబాదులో వైద్యం చేయించలేక స్వగ్రామైన యర్రబోయినపల్లికి వచ్చారు. పక్కనే ఉన్న తిరువూరు ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించారు. డబ్బులు లేకపోయినా అప్పులు చేసి వైద్యం చేస్తున్నప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడంతో ఆందోళనతో ఉన్న తల్లిదండ్రులకు విజయవాడలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయిస్తే తన కూతురు బాగుపడుతుందని తెలిసిన వారి ద్వారా సమాచారం మేరకు విజయవాడ తీసుకెళ్లి వైద్యం చేయించారు. డాక్టర్లు వైద్యం ప్రారంభించి ఖచ్చితంగా వారానికి ఒకసారి వైద్యం చేయించుకోవాలని సూచించడంతో డబ్బులు లేక ఏం చేయాలనే ఆలోచనతో దిగాలుగా ఉన్నారు. తన కూతుర్ని బ్రతికించుకునే ప్రయత్నంలో తెలిసిన వారి దగ్గర నుండి దాదాపు అందరి దగ్గర అప్పులు చేశారు. అడగడానికి కూడా ఎవరు లేకపోవడంతో వైద్యం చేయించడానికి సతమతమవుతున్నారు. తన కూతురిని ఎవరైనా దాతలు ఆదుకుంటే వారికి రుణపడి ఉంటానని వేడుకుంటున్నారు. డబ్బులు లేక కూతురు ఆరోగ్యాన్ని కాపాడుకోలేని దీన స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఆ చిన్నారిని ఆదుకోవాలని వేడుకుందాం....

# మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

– ముఖ్యఅతిథులుగా జాతీయ అధ్యక్షులు

-జి. చెన్నయ్య, తాళ్లపల్లి రవి





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 15 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో పల్లా రాజశేఖర్ అధ్యక్షతన ఖమ్మం టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య పాల్గొని మాట్లాడుతూ దళితులకు వర్గీకరణ కాదు రాజ్యాధికారమే ముద్దు వాటాలు పంచుకోవడం కాదు వాటాలు పెంచుకోవడం కావాలని మాల మానాడు డిమాండ్ చేసింది

భారత ప్రధాని మోడీ దళితుల మధ్య చిచ్చు పెట్టడం కాదు దళితులకు వాటాలు పెంచడం నేర్చుకో పార్లమెంటులో దళితుల వాటా సరిపోవడం లేదు దళిత జనాభా పెరిగింది దానికి తగ్గట్టుగా రిజర్వేషన్లు పెంచాలి తప్ప దళితుల మధ్య చిచ్చుపెట్టి వారి రాజకీయ లబ్ధి పొందటానికి దళితుల్ని మోసం చేయొద్దని అధ్యక్షులు చెన్నయ్య డిమాండ్ చేసినారు

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ వర్గీకరణ పై అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడంపై మండి పడ్డారు లేని పక్షంలో మాలల సత్తా ఏంటో చూపిస్తామని సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు కొట్టివేయడం జరిగింది మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడం కోసం వాళ్ల ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడంపై రిజర్వేషన్ అనే కారణంతో ఆనాడు చంద్రబాబు నాయుడు వర్గీకరణకు మద్దతు ఇవ్వడం వలన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పారు అలానే మోడీకి కూడా తగిన బుద్ధి చెప్తామని మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్న ఆర్ఎస్ఎస్ భావజాల మతోన్మాదుల బిజెపి పార్టీ మద్దతివ్వడంపై మోడీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల మద్దతుపై దళిత సంఘాలు సరియైన సమయంలో తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నామని తాళ్లపల్లి రవి అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, తాళ్లపల్లి రవి, లింగాల రవికుమార్, కన్వీనర్ దామాల సర్వయ్య, అధ్యక్షులు మన్నె శ్రీధర్, కార్యదర్శి రమేష్ ఐక్యవేదిక అధ్యక్షులు కరణం బాలకృష్ణ, రాష్ట్ర సెక్రటరీ కాలంగి దేవదానం, జిల్లా కన్వీనర్ దామల సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తొగరు భాస్కర్, తొగరు రమేష్, యువజన విభాగం నాయకులు పెరంపల్లి నాగార్జున, కుమ్మరి గోపిచరణ్, కానంగి భిక్షం, ప్రభాకర్, వరద నరసింహారావు, సురేష్, పిల్లి సురేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మూడుసు జాకబ్, కాంతమ్మ, సుక్కమ్మ, సువార్త, ప్రసాద్, వీరబద్రం, వీరబాబు, నరసింహారావు, అల్లాటి పౌల్ రా, శివ, పోతుల సుదర్శన్, మురళి, కాంతమ్మ, బండారి జ్యోతి, పల్లె ఉపేందర్ రవికుమార్ వరప్రసాద్, పేతురు, నాగేందర్, పంజా నరసింహారావు, ప్రకాష్ రావు, జగన్నాథం ఖమ్మంలోని అన్ని డివిజన్ నుండి మహిళలు వందలాది మంది కార్యకర్తలు పాల్గొని మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## గుండుకు వేయి ఇవ్వాల్సిందే...!

**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డు లో ఉన్న హిందూ స్మశాన వాటికలో వ్యక్తి దహన సంస్కరాలు పూర్తయిన తర్వాత,కర్మ కార్యక్రమం నిమిత్తం స్మశాన వాటిక వద్దకు వచ్చే బంధువుల వద్ద గుండ్లు గిసే మంగలి గుండుకు వేయి రూపాయలు వసూలు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్మశాన వాటికలో రూ.2 వందలు తీసుకోవాలని స్పష్టం రాసి ఉన్నప్పటికీ విరుద్ధంగా,ముక్కుపిండి వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధిక ధరను నియంత్రించాల్సిన మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నిమ్మకుండి పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ధరను కట్టడి చేయాలని కోరుతున్నారు .స్మశాన వాటికలో బుధవారం 5 కర్మఖండా కార్యక్రమాలు నిర్వహించగా,వారి వద్ద ఏమాత్రం దయ లేకుండా గుండుకు వేయి వసూల్ చేయడం పట్ల బంధువులు మండిపడుతున్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన బీఎస్పీ అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్

-బి.సి అభ్యర్థిని గెలిపించాలని పిలుపు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి అయి తగాని శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతు న్నారు. బుధవారం ఉదయం 4 గంటలకే మున్సిపల్ కార్మికులతో కలిశారు. వారి ఉద్యో గాలు పర్మినెంట్ చేసే బాధ్యత బీఎస్పీ పైన ఉందని హామీ ఇచ్చారు. తదనంతరం పాండురంగారావు మిని ట్యాంక్ బండ్ వద్ద సర్దార్ పటేల్ స్టేడియం, పీజీ కాలేజీ గ్రౌండ్స్ లో వాకర్స్ ను కలిసి స్వచ్ఛమైన రాజకీయాలకు సహకరించాలని కోరారు.

## మీడియా కోఆర్డినేటర్గా రామిశెట్టి మనోహర్ నియామకం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఖమ్మం పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ గా రామిశెట్టి మనోహర్ నాయుడు నియమితులయ్యారు. అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మీడియా విభాగం ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ గా పెనుబల్లి మండలానికి చెందిన రామిశెట్టి మనోహర్ నాయుడును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సమాచార ఇంచార్జ్ మాజీ ఎంపీ అజయ్ కుమార్ నియమించారు. ఎన్ ఎస్ యూ ఐ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా పదవులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మనోహర్ నాయుడు తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పి నాయకులు మల్లు బట్టి విక్రమార్క , టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి, ఏఐసీసీ అధికార ప్రతినిధి ఖమ్మం మహబూబాబాద్ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ బిఆర్ అనిల్ కుమార్ కు ఖమ్మం జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రఘునాథపాలెం సర్పంచ్ గుడిపూడి శారద తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 15 రఘునా థపాలెం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ శాం ౕద, ఆమె భర్త గుడిపూడి రామారావు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలు గ్రామాల కార్యకర్తలు నేతలు తుమ్మల కామెంట్స్ అహంకారానికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అరాచకంకు ఆత్మ గౌరవంకు మధ్య జరుగుతున్న ఎన్నికలు.అక్రమ కేసులు కబ్జాలు భూ దందాలతో అరాచక ఖమ్మంగా మారింది ఈ ఎన్నికలు చారిత్రక ఎన్నికలు తెలంగాణ ఎన్నికలు దేశ ఎన్నికలకు ఓ మలుపు రాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగరనుంది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు బుగ్గవాగతో సాగు నీటి కష్టాలు లేకుండా చేయాలని నాలక్ష్యం బినామీ కంపెనీలతో పనులు పూర్తి అవ్వకుండా చేశారు ఆరాచకం లేని ఖమ్మం కోసం ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు

## మహిళా అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిద్దాం

**– కాంగ్రెస్ పార్టీ గెలుపుకి మహిళలు ప్రచారం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ ఈనెల 30వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకి ప్రచారం చేశారు. నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపుకు మహిళలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇంటింటికి తిరుగుతూ వివరించి మట్టా రాగమయి గెలుపుకై నియోజకవర్గంలోని మహిళా లోకం ఏకంమై మట్టా రాగమయి గెలుపులో మహిళలు భాగస్వామి కావాలని కోరారు.

## 10వ డివిజన్ సుందరయ్య నగరంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 15 ఖమ్మం నగరం స్థానిక 10వ డివిజన్ సుందరయ్య నగర్, ఇందిరానగర్ గడపగడపకు బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం బిఆ ర్ఎస్ పువ్వాడ అజయ్ కుమార్ గెలుపే ధ్యేయంగా విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ అధ్యక్షులు యాకూబ్ పాషా, ఎక్స్ ఎంపీటీసీ వంగవీటి శ్రీనివాసరావు, సుందరయ్య నగర్ నాయకులు గురుస్వామి, షకీల్, సాదిక్, చారి, కౌశిక్, సతీష్, అహ్మద్ స్థానిక మహిళలు కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు.

## బీ.అర్.ఎస్ పార్టీకి షాక్

**-రఘునాదపాలెం మండల బి.ఆర్.ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

రఘునాథపాలెం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ శారద ఆమె భర్త గుడిపూడి రామారావు, పరికబోడు తండా యువజన నాయకులు తేజావత్,నగేష్ తో పాటు ఉదయ్ నగర్ కాలనీకి చెందిన సాధిక్ ఆధ్వర్యంలో, నాగమణి, భారతి, నీల , వెంకటలక్ష్మి, మల్లికమ్మ, తోపాటు 20 కుటుంబాలు ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో తుమ్మల క్యాంప్ ఆఫీస్ నందున బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ ,అహంకారానికి ఆభివృద్ధి కి మద్య జరుగుతున్న ఎన్నికలని,అరాచకంకు ఆత్మ గౌరవం కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు.అక్రమ కేసులు,భూ కబ్జాలు భూ దందాలతో అరాచక ఖమ్మం గా మారిందని విమర్శించారు.ఈ ఎన్నికలు చారిత్రక ఎన్నికలు అనితెలంగాణ ఎన్నికలు దేశ ఎన్నికలకు ఓ మలుపనిరాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగరనుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు బుగ్గావాగు తో సాగు నీటి కష్టాలు లేకుండా చేయాలని నా లక్ష్యంఅని పేర్కొన్నారు.బినామీ కంపెనీ లతో పనులు పూర్తి అవ్వకుండా చేశారనిఆరాచకం లేని ఖమ్మం కోసం ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ పట్టణ అధ్యక్షులు జావిద్ సాదు రమేష్ రెడ్డి కమర్తపు మురళి తో పాటు రఘునాథపాలెం మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అందరివాడు సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించండి

**-రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో రాజ్యసభ సభ్యులు బండి పార్తిసారథి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి బయన్నగూడెం, కుప్పెనకుంట్ల, పెనుబల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్యను గెలిపించాలని మండల ప్రజలను కోరారు. మండలంలో పలు గ్రామాలలో జరిగిన ఆత్మీయసమ్మేళన సభలో ముఖ్య అతిథిగా ఖమ్మం రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధిని, సత్తుపల్లి నియోజకవర్గంలో, పెనుబల్లి మండలంలో సండ్ర వెంకట వీరయ్య చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ వివరిస్తూ సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజల్లోనే ఉంటూ పిలిస్తే పలికే వ్యక్తి గా గత మూడు పర్యాయములు మీలో ఒక్కడిగా మెలిగారో మీ అందరికీ తెలుసని మూడు దఫాలుగా ఏ విధంగా దీవించారో అదేవిధంగా నాలుగవసారి గెలుపుకు మీ దీవెనలు సండ్ర ఉండాలని కోరారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై మి అమూల్యమైన ఓటు వేసి బిఆర్ యస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యను దీవించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, భుఖ్య ప్రసాద్, కోటగిరి సుధాకర్ బాబు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్ కుమార్ , వంగా గిరిజపతిరావు, సర్పంచులు తావు నాయక్, భూక్యా పంతులీ, తేల్లూరి నాగేశ్వరావు, గౌస్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## సింగరేణిలో జోరుగా కాంగ్రెస్ అభ్యర్ధి రాందాస్‌నాయక్ ప్రచారం..

**-గ్రామ గ్రామాన కాంగ్రెసులో చేరికలతో బీఆర్ఎస్‌కు షాక్**

**-ప్రజా శీర్వాదం ఎన్నటికి మరవను..వైరా కాంగ్రెస్ అభ్యర్ధి రాందాస్‌నాయక్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15) కాంగ్రెస్ వైరా నియోజకవర్గ స్థాయి అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం సింగరేణి మండలంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. చీమ్నాతండా నుండి ప్రారంభమైన ప్రచారం ఊరురా చేరికలతో సందడిగా సాగింది. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు పెరగటంతో ప్రచారం ఊపందకుంది.ఈసందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆదరణ, ఆశీర్వాదం ఎన్నటికి మరవనన్నారు.తన పని తనం గుర్తించి కాంగ్రెస్ పార్టీటికెట్ ఇచ్చిందని,మీ వెన్నంటే ఉండే నన్ను ఆశీర్వాదించి గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ ద్వందనీతి,పక్షపాత వైఖరిపై ప్రజలు విసిగిపోయా రన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,తలారి చంద్రప్రకాశ్,మల్లెల నాగేశ్వరారవు, గుగులోత్ శ్రీను, తోటకూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

# కంకికొడవలి గుర్తునే చేతి గుర్తుగా భావించి ఓట్లేయాలి



## -కూనంనేని ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## -టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)- చుంచుపల్లిలో కాంగ్రెస్ బలపరుస్తున్న కొత్తగూడెం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివ రావుతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అందుకు ప్రజలంతా కలిసి కొత్తగూడెం ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు ను గెలిపించాలని పిలుపునిచ్చారు.కొత్తగూడెం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార పార్టీ ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చడానికి కూనంనేనికి ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపిఐ అభ్యర్థికి మద్ధతు తెలపాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంతోటి పాల్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, సిపిఐ మండల సెక్రెటరీ మురళి, ఓబీసీ మండల అధ్యక్షులు వీరబాబు, సర్పంచ్ గోవిందు, స్థానిక నాయకులు హేమ్లా, కిషన్, చిన్న, నాగయ్య, శ్రీను కాంగ్రెస్,సిపిఐ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తాం - ముద్రగడ వంశీ

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - గతంలో తెలుగుదేశం పార్టీ మద్దతు గెలిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఇల్లందు నియోజకవర్గానికి పెద్దగా చేసింది ఏమీ లేదని, షాడో ఎమ్మెల్యే హర్సింగ్ నాయక్ ఐదు సంవత్సరాల స్థానిక పరిపాలనకాలంలో అందరిని బెదిరిస్తూ భయపెడుతూ రాజకీయాలు చేసాడు తప్ప ఇల్లందు లో చెప్పుకొదగ్గ ఎటువంటి అభివృద్ధికి సహకరించ లేదని ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముద్రగడ వంశీ అన్నారు. టిడిపి నియోజకవర్గ సమావేశం బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గములోని బయ్యారం, గార్ల, టేకులపల్లి, ఇల్లెందు రూరల్ మండల కమిటీల నిర్ణయం మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయడం లేదని ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఏ పార్టీతో కలసి పనిచేయాలనే పార్టీ భవిష్యత్తు కార్యాచరణ పై ప్రాథమిక సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అంతేకాకుండా రెండు రోజుల్లో రాష్ట్ర పార్టీ నిర్ణయం కూడా ప్రకటిస్తుందని రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు తెలుగు తమ్ముళ్లు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బయ్యారం, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, ఇల్లందు రూరల్, ఇల్లందు పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీ పథకాలు

- మోసపూరిత బిఆర్ఎస్ ను నమ్మొద్దు

-కాంగ్రెస్ నాయకులు చీమల మర్రి మురళి

-చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రచారం

- కాంగ్రెస్‌లో చేరిన యాలం వారి 20 కుటుంబాలు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం పక్కా జరుగుతుందని ఆ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాళ్ల గూడెం గ్రామానికి చెందిన ఒకే ఇంటి పేరు గలిగిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వటం జరిగిందని అన్నారు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మురళి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందేనని కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని.రాష్ట్రం ఇచ్చిన వారికి అభివృద్ధి చేసే బాధ్యత కూడా ఉంటుందని. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని రైసుపేట గ్రామంలోని యాలం వారి 20 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు జెడ్పిటిసి ఇర్పా శాంత ఎంపిటీసీ మడకం పద్మజ చర్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సిరిపురపు శివ, దేవభక్తుని రామకృష్ణ (ఆర్కే) తాటి రామకృష్ణ, సుందరి సురేష్,ఇర్ప శ్రీను ,తడికల లాలయ్య,తోటమళ్ల వరప్రసాద్, యాలం రమేశ్,దోమల రజనీకాంత్ తదితరలు పాల్గొన్నారు.

## సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు కృషి చేయాలి

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి కూనంనెనీ సాంబశివరావు గెలుపుకు సీపీఎం కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మంచిగంటి భవన్లో నియోజకవర్గ కన్వీనర్ కాసాని ఐలయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం లో రాజకీయ టూరిస్ట్ జలగం వెంకటరావు, అవకాశవాది వనమా వెంకేశ్వరరావు ను ఓడించి ప్రజాస్వామిక వాది కూనంనేని సాంబశివరావు ను గెలిపించాలని కోరారు. వామపక్షాల అభ్యర్థులు అసెంబ్లీలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతారని, ప్రజాస్వామ్య రక్షణకై నిలబడతారన్నారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ లో ప్రజా సమస్యలు వెలుగులోకి రావని, ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజా గొంతుకగా పని చేస్తారన్నారు. అనంతరం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రశ్నించే శక్తులను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజక వర్గ అభివృద్ధికి వామపక్ష శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అవకాశవాద రాజకీయాలను ఓడించి స్వచ్ఛ రాజకీయాలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం సీపీఐ తప్పక గెలుస్తుందని, అందుకు కమ్యూనిస్టుల సాగించిన పోరాటాలే నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, ఎం జ్యోతి, నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, దోడ్డా రవి, వీర్ల రమేష్, యు నాగేశ్వరరావు, మందా నరసింహారావు, యం వి అప్పారావు, నగేష్, వీరన్న లక్ష్మి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -తాసిల్దార్ తిరుమల చారి

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిఒక్కరు ఓటు హక్కునువినియోగించుకోవాలని తాసిల్దార్ తిరుమల చారి అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రమేల అలా ఆదేశాల మేరకు డిపిఆర్ఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ద్వారా ఓటు హక్కుపై ప్రజలకు చైతన్య కళాజాతర ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఓటు కలిగిన ప్రతి ఒక్కరు మద్యం, నగదుతో పాటు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా న్యాయ ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా వజ్రాయుధమైన ఓటు విలువ తెలుసుకొని మంచి నాయకుని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు నరసింహారావు, ముత్తయ్య, రెవిన్యూ సిబ్బంది, కళాకారులు కాంపల్లి బాలు,నందు, స్నేహ, నీలా ముసా, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదోసారి కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచి వనమా చరిత్ర సృష్టిస్తారు





### - డాక్టర్ వనమా అలేఖ్య

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గంలో ఇంతవరకు ఎవరు కూడా ఐదు సార్లు ఎమ్మెల్యే కాలేదని, కానీ వనమా కొత్తగూడెం నియోజకవర్గానికి 5వ సారి ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టిస్తారని వనమా అలేఖ్య అన్నారు. బుధవారం పాతపాల్వంచ యూత్ నిర్వహించిన రోడ్ షోకు హాజరైన వనమా అలేఖ్యకు ప్రజలు ఘన స్వాగతం పలకగా, ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం, పాతపాల్వంచ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, రోడ్ షోగా చర్చి లైన్ గ్రౌండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తమ సొంత ఊరు అయినా పాతపాల్వంచ ప్రజలు తమకు అండగా ఉన్నారని, బంపర్ మెజారిటీతో ప్రతిసారి గెలిపిస్తున్నారని, పాత పాల్వంచలో సెంటర్ నుంచి బొడ్రాయి వరకు వేసిన డబల్ బీటి రోడ్డు, సెంటర్లో బస్‌స్టాప్, కొత్తగా నిర్మించిన పశు ఆసుపత్రి, పెద్దబడి స్కూల్లో అదనపు తరగతుల నిర్మాణము ఇవన్నీ



అభివృద్ధికి నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని, సీఎం కెసిఆర్ బలపరిచిన వనమా కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వనమా మనీషా, బిఆర్ఎస్ అధ్యక్షులు బత్తుల మధుచంద్, యూత్ నాయకులు ఫరీద్, తంబళ్ల నాగసత్యం, రెడ్డిమల్ల మణికంఠ, వాసుమల్ల రాంబాబు, ధర్మరాజుల శంకర్, దేవుడు సాయి, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, పెద్దలు ముక్తేవి రంగమ్మ, లింగమర్ల రాజ్యలక్ష్మి, సునీత, శ్రీదేవి, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అంత ఆగమాగమే

**- తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టి ఒరగపెట్టిందేమిటి...?**

**- ఇతర పార్టీల చరిత్ర చూడండి వాళ్లకు చరమగీతం పాడండి**

**- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అధినేత సోనియమ్మ...**

**- జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కుట్రపూరిత ఆలోచన**

**- ప్రజాస్వామ్య పరిణతినిచాటండి**

**- పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్ధి పొదెం వీరయ్య.**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)** - బి ఆర్ఎస్ పార్టీతో ఒరిగేది ఏమీ లేదని ఆ పార్టీ అధికారం కోసం మళ్లీ అలవికాని వాగ్దానులతో వెంపర్లాడుతుందని కాంగ్రెస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య బాలసాని లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి మళ్ళీ కొత్త రకమైన హామీలతో మీ ముందుకు వస్తున్నారని, ఆ పార్టీలన్ని బూటకమని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని మీరు వినియోగించుకునే ఓటు హక్కు తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిందని హెచ్చరించారు. భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య నివాస గృహంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పొత్తులో భాగంగా సిపిఐ, తెలుగుదేశం పార్టి ల నాయకులు పాల్గొన్నారు. ఆయన బి.ఆర్.ఎస్ పార్టీపై నిప్పులు జరిగారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బిఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకబడిన ఆయన కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో ప్రజల బతుకులు మారలేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం ప్రతీకగా వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని, ఎమ్మెల్యే వీరయ్య సూచించారు.

అనంతరం బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పార్టీల చరిత్ర నడవడిక చూసి ఓటేయాలని ప్రజలకు




పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోచేరడానికి ఏ పదవులు ఆశించి రాలేదని, ఆత్మగౌరవం కోసము వచ్చేనని, భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పుట్టిందే దేశ సమగ్రత అభివృద్ధి కోసమేనని పేర్కొన్నారు. ఎన్నికలంటే ఎందరో వస్తుంటారు, ఏదో చెబుతుంటారు, ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని, నిజనిజాలు గమనించి ఓటు వేయాలని కోరుతున్నానని బాలస్వామి లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్యను పట్టుకొని స్థానికుడు కాదని ,ఎమ్మెల్సీ తాతా మధు అనడం హాస్యస్పందంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు స్థానికుడ, స్థానికేతరుడా, అనేది ఆలోచించుకోకుండ ఎదుటివారిని విమర్శించడం తగదని ఆయన ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్సీ తాత మధు ఎక్కడో కుటుంబముతో అమెరికాలలో ఉండేవాడని అటువంటి వ్యక్తి ఎన్నికల్లో భాగంగా భద్రాచలం వచ్చి వీరయ్య వీరయ్య పై అవాకులు సేవకులు విసరడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు... తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు కేసీఆర్ పాలనలో గోసపడ్డారని, రాష్ట్రంలో రైతు సంక్షేమం, ప్రజా అభివృద్ధి రైతుల అవసరాలను తీర్చేందుకు రైతు ను రాజుగా చేయాలని ఆశయంతో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రణాళికతో ఉంది.. ప్రజల బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు... కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని, గొప్పలు మాత్రమే చెప్పుకుంటుందని వాపోయారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ సర్వనాశనము అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గోల్మాల్ మాటలు విని ఆగం కావద్దని ఓటర్లకు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నేత రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ. ఎటువంటి ప్రలోభాలకు లొంగిపోకుండ పొత్తులో ధర్మాన్ని కచ్చితంగా పాటిస్తామన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య గెలుపే లక్ష్యముగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నేతగా కొనసాగిన రావులపల్లి రాంప్రసాద్ (మా అన్నయ్య) బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన అంతమాత్రాన సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అతనితోపాటు బిఆర్ ఎస్ పార్టిలోకి వెళ్తారనేది నిజం కాదని, సిపిఐ పార్టీకి ఒక ఆశయంతో నిబంధనలకు కట్టుబడి ఉన్న పార్టీ అన్నారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టున్న సిపిఐ పార్టీ క్యాడర్ అంతా వీరయ్య గెలుపుకై సమీష్టంగా పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. భద్రాచలంలో కాంగ్రెస్ జెండా ఎగరివేయడం లో ఎటువంటి సందేహం లేదన్నారు. పొత్తులో ధర్మంగా ఎటువంటి ప్రలోభాలకు అపోహాలకు తావు లేకుండ ఖచ్చితముగా సిపిఐ పార్టి వీరయ్య గెలుపు కోసం పనిచేస్తుందన్నారు. వీరయ్యతోనే భద్రాచలం అభివృద్ధి సాధ్యమవుతుందని, కొందరు నాయకులు వీరయ్య స్థానికేతరుడని చేస్తున్న ఆరోపణలను ఆయన తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సరేళ్ల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ చింతిరాల రవికుమార్, భద్రాచలం బ్లాక్ కన్వీనర్ నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్, సిపిఐ, టిడిపి యువజన నాయకులు పాల్గొన్నారు...



## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎంపీడీవో బాలరాజు

**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)** - రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పోలింగ్ బూతుల వద్ద సౌకర్యాల లేమి లేకుండా చూడాల్సిన బాధ్యత నెలకొన్న నేపథ్యంలో అధికారులను పోలింగ్ బూతుల వద్ద పరిశీలకు పంపారు. ఈ క్రమంలో ఇల్లందులో మండలంసుభాష్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల లలితాపురం గ్రామంలో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్ నుబుధవారం ఇల్లందు మండల పరిషత్ అభివృద్ధి అధిగారి బాలరాజు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్‌లో టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, మూడు చక్రాల సైకిల్ నిమిత్తం ర్యాంపు మొదలైన సౌకర్యాలు అన్ని సక్రమంగా ఉండేలా గ్రామ పంచాయతీ కార్యదర్శికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన అబ్జర్వర్ కమల్ కిషోర్ సోన్ ..





చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) - ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కమల్ కిషోర్ సోన్ చుంచుపల్లి మండలంలో పెనగడప లోని మూడు పోలింగ్ కేంద్రాలు, రుద్రంపూర్ లోని మూడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి, పోలింగ్ బూతుల వారిగా మొత్తం ఎన్ని ఓట్లు ఇందులో స్త్రీలు,పురుషులు, గత ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత అని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఇట్టి కార్యక్రమంలో చుంచుపల్లి తహశీల్దారు కృష్ణ, చుంచుపల్లి మండల ఎంపీడీవో ఎం సీ సీ మందా మంగమ్మ, సెక్టార్ అధికారి ఎంపిఓ గుంటి సత్యనారాయణ, ఏవో మారుపాక రాజేశ్వరి అగ్రికల్చర్ సెక్టార్ అధికారి, స్పెషల్ ఆఫీసర్ మరియన్న, పంచాయతీ కార్యదర్శులు వై చెన్నకేశవులు, డి హనుమంతు, ఉపేందర్, బి ఎల్ ఓ లు ఉన్నారు.

# నియోజకవర్గంలో ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి

**- గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**
**- మీడియా సమావేశంలో జనసేన అభ్యర్థిని ఉమాదేవి**





అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - నియోజకవర్గంలో నెలకొన్న ప్రతీ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిని ముయ్యబోయిన ఉమాదేవి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని ఓ పంక్షన్ హాల్‌లో బిజెపి, జనసేన నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు సీటు కేటాయించిన జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు ముందుకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి, జనసేన పొత్తులో అశ్వారావుపేట ఎస్టీ స్థానానికి గాను తాను మీ ముందుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. తాము నిర్వహిస్తున్న ప్రచారంలో జనసేన, బిజెపి నాయకుల, కార్యకర్తల, పవన్ కల్యాణ్ అభిమానులు చూపిస్తున్న ఆదరణ తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందనిన్నారు. ఈ నెల 30న జరుగు ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు, బిజెపి మండల అధ్యక్షులు మెట్టా వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌విటి కొండ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఏరియాల్లో సింహం విస్తృత ప్రచారం

**- అడుగు అడుగునా పూల వర్షంతో ఘన స్వాగతం**
**- ఈసారి మీకే మా ఓటు అంటున్న ఆడబిడ్డలు, ప్రజలు.**







లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన బంగారుచెలక, లక్ష్మీపురం, చింతపెంటిగూడెం, బొజ్జలగూడెం, తిప్పగుట్ట, గొల్లగూడెం, మర్రిగూడెం, తోకబంధాల, పునుకుడుచెలక, మైలారం, చింతవర్రె, గట్టుమల్ల గ్రామాలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జలగం వెంకటరావు విస్తృత పర్యటన చేసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కొన్ని గ్రామాలలోని ప్రజలు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జలగం చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ మళ్లీ మీరే ఎమ్మెల్యేగా గెలిస్తే ఆగిపోయిన అభివృద్ధి పనులు జరుగుతాయని మీరు చేసిన అభివృద్ధి పనులు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉన్నాయని కృతజ్ఞతలు తెలిపారు. బంగారుచిలుక గ్రామపంచాయతీలోని గొల్లగూడెం వెళ్లే రహదారి మధ్యలో వాగు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఈ విషయాన్ని అప్పటి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు దృష్టికి తీసుకుపోవటంతో గొల్లగూడెం బంగారుచిలక గ్రామాల మధ్య బ్రిడ్జి ని ఏర్పాటుచేసి వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశారని గొల్లగూడెం బంగారు చిలక ప్రజలు తెలిపారు. బంగారుచిలక, గొల్లగూడెం బ్రిడ్జి పనులు పూర్తి అయి ఈ మధ్యనే రాకపోకలు కొనసాగిస్తుండటంతో బుధవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ గ్రామానికి వెళ్లిన జలగం వెంకటరావుని బ్రిడ్జి మీద పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల ప్రజలు జలగం వెంకటరావు దృష్టికి కొన్ని సమస్యలను తీసుకొని వచ్చారు కొన్ని గ్రామాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కొంతమంది పోడు రైతులకు పట్టాలు కూడా రాలేదని జలగం దృష్టికి తీసుకువచ్చారు. రానున్న రోజులలో మీ సమస్యను తప్పకుండా తీరుస్తానని ప్రతి గ్రామంలో అభివృద్ధిని ఇంకా ముందుకు తీసుకు వెళ్తానని అవసరమైన రైతులకు సోలార్ మోటార్లను ఉచితంగా అందిస్తామని గ్రామంలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తీర్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి జడ్పిటిసి దంపతులు మేరెడ్డి వసంత, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ శిరీష, సర్పంచులు ఉప సర్పంచులు జలగం అనుచరులు ముఖ్య కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వారావుపేట బరిలో 14 మంది అభ్యర్థులు

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - అశ్వారావుపేట అసెంబ్లీ స్థానానికి గాను 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.రాంబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 25 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా అందులో 2 తిరస్కరణకు గురికాగా 23 మంది ఉండగాఅందులో 9 మంది తమ నామినేషన్‌లు ఉప సంహరించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అశ్వారావుపేట అసెంబ్లీ స్థానానికి గాను 14 మంది బరిలో ఉన్నారు. బరిలో ఉన్న వారిలో పిట్టల అర్జునరావు(సిపిఎం), జారె ఆదినారాయణ(కాంగ్రెస్), మడకం ప్రసాద్ (బిఎస్పీ), మెచ్చా నాగేశ్వరరావు (బిఆర్ఎస్), ఊకే రవి(గోడ్వాన దండకారణ్య పార్టీ), కన్నెబోయిన వెంకటనర్సయ్య (గోడ్వాన గణతంత్ర్య పార్టీ), పద్దం వెంకటరమణ (అలియన్స్ ఆఫ్ డెమెక్రటిక్ డిఫార్మ్ పార్టీ), మనుగొండ వెంకటముత్యం(భారత చైతన్య పార్టీ), ముయ్యబోయిన ఉమాదేవి (జనసేన పార్టీ), ఆంగోతు కృష్ణ (ఇండిపెండెంట్), ఊకే ముక్తేశ్వరావు (ఇండిపెండెంట్), కల్లూరి కిషోర్ (ఇండిపెండెంట్), కుంజా నాగమణి (ఇండిపెండెంట్), తంబళ్ళ రవి (ఇండిపెండెంట్) అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి వనమా గెలుపుకై ఇంటింటి ప్రచారం

**- 23వ వార్డు కైలీలైన్‌లో ప్రచారం చేపట్టిన నాయకులు**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు గెలుపును కాంక్షిస్తూ వార్డువ్యాప్తంగా బి.ఆర్.ఎస్ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు ర్యాలీ నిర్వహించి విస్తృతంగా ఇంటింటికి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం గ్యాస్ సిలిండర్ రూ.400, సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి స్కీం కింద రూ.3 వేలు, రూ.15 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రూ.5 లక్షల ఇన్సూరెన్స్, దళితబంధు, రైతుబంధు, బీసీబందు, ముస్లిం, మైనార్టీబందు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, ఇంటి స్థలాలు, ఇండ్లు సంక్షేమ కార్యక్రమాల కోసం టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న వనమా వెంకటేశ్వరరావును కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం.. అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ వస్తే మళ్ళీ కరెంటు కష్టాలే...
- మూడు గంటలు కరెంట్ ఇవ్వమన్నా కాంగ్రెస్ కావాలా?
- 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న బిఆర్ఎస్ కావాలా?..
- రాముడి ప్రతిమ పేరుతో రాజకీయ చేయడం తగదు...
- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఇచ్చింది రాముడు ప్రతిమే కదా...?
- కాంగ్రెస్ పార్టీపై నిప్పులు సెరిగిన రావులపల్లి రాంప్రసాద్...



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)** – గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే పోదెం వీరయ్య చేసింది ఏమిటని బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలంలో ములుగు సాంప్రదాయం, ములుగు దందా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పోదెం వీరయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మొత్తం ములుగు జిల్లా ప్రజలతో నిండిపోయి ఉంటుందని, భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన ప్రజలు లేరా వీరయ్యని సూటిగా ప్రశ్నించారు. భద్రాద్రి ప్రజల అభివృద్ధి కొరకే పార్టీ మారానని తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పైకి కనపడేంత మంచి వ్యక్తి కాదని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఓట్లతో గెలిచిన వీరయ్య భద్రాచలం ప్రాంతానికి ఆయన చేసింది ఏముందన్నారు. పొదెం వీరయ్యను ములుగు పంపండి. మన ప్రాంత వ్యక్తి తెల్లం వెంకట్రావును ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. అభ్యర్థి తెల్లంవెంకట్రావు గెలుపుకై పార్టీ క్యాడర్ సైనికుల్లా పనిచేయాలని, బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి జరిగిందంటే కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి చూశాం అన్నారు.. రైతుకు పెట్టుబడి, రైతు బీమా, రైతులకు విత్తనాలు పంపిణీ, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వము కొనుగోలు చేసి త్రాగు, సాగు నీరు, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, శాదిక్ ముబారక్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలకు కేసీఆర్ పెద్దపీట వేశారని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ కాంగ్రెస్ 50 ఏళ్ల కాలంలో ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసునని తొమ్మిదిన్నెర కాలంలో బంగారు తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు చదువుకొని మాట్లాడుతున్నారో చదువు లేక మాట్లాడుతున్నారోఅర్థం కావడం లేదని 3 గంటలు కరెంటు రైతులకు ఇస్తే సరిపోతుందని అద్దెకు తెచ్చుకున్న పిసిసి ప్రెసిడెంట్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాముడి పేరుతో రాజకీయం తగదని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బహుకరించిన ప్రతిమ రాముడు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే దైవభక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందా అయోధ్య బాబ్లీ మసీద్ వివాదాన్ని లేపింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మల్లెల రవిచంద్ర, గూడపటి శ్రీను, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల తిరుపతిరావు, కోండిశెట్టి కృష్ణమూర్తి, అకోజు సునీల్, కోలా రాజు, హాలిమ్ ఖాన్, నర్సింహులు, మరెడ్డి గణేష్, కొలిపాక శివ, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి గెలిపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల్లో బీజేపి అభ్యర్థి పోడియం బాబురావు గెలుపే లక్ష్యంగా బీజేపి కార్యకర్తలు బుధవారం ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి, జిల్లా నాయకులు వజ్రేశ్వరావు మాట్లాడుతూ బీజేపి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని పినపాక నియోజకవర్గంలో పోడియం బాబురావు కమలం గెలుపుకై గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పూనం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి అబ్బు శ్రీనివాసరావు, పాయం వెంకటేష్, లక్ష్మయ్య, ముక్తేష్, సతీష్, బాబురావు, బొమ్మల రాంబాబు, జనార్ధన్, పాయం బుచ్చయ్య, జారీ నరసయ్య, ఈసం వెంకయ్య, సత్యసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, ఎమ్మెల్యే పొదేం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ నేత రావులపల్లి రవికుమార్‌తో కలసి భగవాన్‌దాస్ కాలనీ, అశోక్‌నగర్ కాలనీ, కొత్తకాలనీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొదెం వీరన్న గెలుపుతో భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ముందుగా చర్ల రోడ్డులో గల శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పోదెం గెలుపు కోసం అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరయ్య గారు గడప,గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. 100 కోట్లు, 1000 కోట్లు అంటూ, భద్రాచలం రామయ్య ను, భద్రాచల నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్ ను గద్దెదించేందుకు భద్రాచల నియోజకవర్గ ప్రజలు నడుం బిగించి, భద్రాచల ప్రాంతం నుంచే వారి ఓటమికి తొలి అడుగు వేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడుతున్న ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి వీరయ్య అని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, సిపిఐ నేత రావులపల్లి రవికుమార్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కూనంనేని గెలుపు కోసం గ్రామాల్లో పర్యటించిన గద్దల రమేష్..



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని దంతెలబోర, బంద్రిగుండా, దంతెలబోర ఎస్సీకాలనీ, సంఘం, నాగారం గ్రామాల్లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు "సర్పంచ్" గద్దల రమేష్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూనం నేని గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు కూనంనేని గెలిస్తే నియోజకవర్గాలో ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుందని కూనంనేనీ గెలుపుతో నియోజకవర్గంలో చందాలు, దందాలు ఉండవన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కూనంనేని సాంబశివరావు గెలిస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకట్రావు, ఉపేంద్ర, సురేషు, ప్రవీణు, శివరావు, నాగరాజు లక్ష్మణరావు, మంగీలాల్, మల్లయ్య, రామునాయక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ప్రారంభమైన నిత్య అన్నదానం.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణాపరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో బుధవారం నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి శ్రీనివాస్, గురు స్వామి కనగాల రాంబాబు, సత్యం, బి ఎన్ చారి, బేతంచెట్టి వెంకట స్వామి, చెరుకూరి శేఖర్ స్వామి, నాగేంద్ర స్వామి, భక్తులు పాల్గొన్నారు సుమారు రోజుకి 600 నుంచి 700 మందికి జనవరి 5వ తారీఖు వరకు నిత్యానదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మడత అభిమానులు

**– మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పిన కేటీఆర్**

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు హైదరాబాదుకు వెళ్లి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలువకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి కేటీఆర్ పార్టీ కండువా మెడలో చేశారు. చేరిన వారిలో ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ భవన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, శివశక్తి రాష్ట్ర నాయకులు దండు సారయ్య, కోటగిరి రాజేందర్, బాణాల శ్రీనివాస్ కోటగిరి నవీన్ మహేష్ శేఖర్ తదితరులు ఉన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ముదిరాజ్, శివశక్తి నాయకులకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అదేవిధంగా వారికి రానున్న రోజుల్లో అన్ని విధాలుగా తగిన న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో మూడోసారి టిఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు... వారితో పాటు బిఆర్ఎస్‌లో పలు వార్డుల నుండి ప్రముఖులు బాణాల శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, కోటగిరి నవీన్, మహేష్, శేఖర్, తదితరులు చేరారు.



# స్వతంత్ర అభ్యర్థిని మెస్సు ఉషారాణి విజయాన్ని కాంక్షిస్తూ బయ్యారం లో విస్తృత ప్రచారం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి, ఆదివాసి ముద్దుబిడ్డ మెస్సు ఉషారాణి విజయాన్ని కాంక్షిస్తూ బయ్యారం, గార్ల మండలాల యూత్ సభ్యులు ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వారు బయ్యారం గాంధీ సెంటర్లోని విబిటి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి మెస్సు ఉషారాణి గెలుపు కోసం బయ్యారం మండలం యూత్ కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అలాగే నియోజకవర్గ అభివృద్ధితో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను గురించి చర్చించడం జరిగింది. మా ప్రధాన ఎజెండాలు ముఖ్యంగా ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బయ్యారం పెద్దచెరువు కొన్నివేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది. నేటి పాలకుల నిర్లక్ష్యం వలన పెద్దచెర్వు ఆయకట్టు ప్రశ్నర్థకంగా మారింది, ఇప్పుడున్న పరిస్థితుల్లో బయ్యారం మండలం రైతులు సాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం ఒక్క పంట కూడా పండే పరిస్థితి లేకుండా పోతుందని, బయ్యారం పెద్దచెర్వుపై రిజర్వాయర్ నిర్మించి కాల్వలు శాశ్వత మరమ్మత్తులు చేయాలని, అలాగే బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు నినాదాన్ని రాజకీయ లబ్ధి కోసమే వాడుకుంటున్నారన్నారు. ఇక్కడ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా గాని స్థానికంగా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని, కావున ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి. అలాగే ఏజెన్సీలో గిరిజనులకు, గిరిజనేతరులకు అందరికి పోడు పట్టాలు ఇవ్వాలని, మేస్సు ఉషారాణి గెలుపే లక్ష్యంగా పని చేయాలిని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి యువజన సంఘం బయ్యారం మండల అధ్యక్షులు కాకి విజయ్ ముదిరాజ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి గండు సురేష్ కుమార్, బయ్యారం టౌన్ అధ్యక్షులు మక్కల వీరన్న, వివిధ కుల సంఘాల యువ నాయకులు రామగిరి ఉప్పల్లయ, జోగా సుబ్బు, జక్క నరేంద్రరెడ్డి, గునిగంటి రాంబాబు, చీర ఉమేష్, బచ్చలి భరత, బచ్చలి సాయి, తోండల అనిల్, గండు నరేష్, బచ్చలి హరీష్, తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర ఉధ్యక్షులు కొత్త వినయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ కలిగి ఉండాలి

**- బూతుస్థాయి అధికారులు ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక**





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్నికల ఉల్లంఘన మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలు నందు 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాగులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగం, ఓటరు స్లిప్పులు పంపిణి, సి విజిల్ యాప్ డౌన్లోడ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి విజిల్ యాప్ ను బూతుస్థాయి అధికారులు, పార్టీల ఏజెంట్లు తప్పని సరిగా డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా సి విజిల్ యాప్లో ఉల్లంఘనలపై ఏ విధంగా పిర్యాదు చేయాలో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతూ మంచానికి పరిమితమైన వ్యక్తులకు ఫారం 12 డి ద్వారా ఇంటి నుండే ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ కేటగిరికి చెందిన వ్యక్తులు ఓటుహక్కు వినియోగం సమాచారాన్ని ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా పోటీచేయు అభ్యర్థులకు ముందస్తు సమాచారాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఓటరు ఇంటికెళ్లు సందర్భంలో పార్టీల ఏజెంట్లును సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటి కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. మద్యం పంపిణీ చేసే అవకాశం ఉన్నందున నియంత్రణకు చర్యలు చేపట్టాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు ప్రకారం మరింత కట్టుదిట్టుమైన పటిష్ట పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు స్లిప్పులు పంపిణీ కార్యక్రమాన్ని బూతుస్థాయి అధికారులు ద్వారా పంపిణీ చేయాలని చెప్పారు. బూతుస్థాయి అధికారులు పంపిణీ చేసిన ఓటరు స్లిప్పులతో ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని చెప్పారు. ఓటర్లు ఓటరు స్లిప్పులను జాగ్రత్తగా బద్రపరచుకోవాలని చెప్పారు. ఓటుహక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి వచ్చు సందర్భంలో పోలింగ్ కేంద్రం, క్రమ సంఖ్య పరిశీలన సులభమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు అలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీల బిఎస్పి నుండి జె.ఆనందరావు, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ నుండి సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్ఫోర్స్మెంటు టీం భద్రాచలం పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా ఎండు గంజాయిని తలిస్తున్నా ఇద్దరు వ్యక్తులను ఎన్ఫోర్స్మెంటు అధికారులు పట్టుకున్నారు. ఎన్ఫోర్స్మెంటు అధికారులు వెల్లడించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి... ఎక్సైజ్ కమీషనర్ జ్యోతి బుద్ధా ప్రకాష్ ఉత్తర్వుల మేరకు ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్ధన్ రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాలతో ఏఈ ఎస్ తిరుపతి ఆధ్వర్యంలో, ఎన్ఫోర్స్మెంట్ టీం భద్రాచలం లోని అంబేద్కర్ సెంటర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, నెల్లిపాక రోడ్ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద వాహన తనిఖీలు చేయగా మహారాష్ట్ర రాష్ట్ర లాతురుకి చెందిన అల్లభక్ష నజిర్, హీన అమిర్ షేక్ (మహిళా) లు స్కోడా లోయర్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపీ 09 డివై 47 77 గల కార్‌లో గంజాయిని రవాణా చేస్తూ ఉండగా నెల్లిపాకరోడ్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద అధికారులు వీరిని పట్టుకొన్నారు.వీరిని విచారించగ ఒడిశా రాష్ట్రం మల్కానగిరిలో గంజాయిని కొనుగోలు చేసి దానిని స్కోడా కారు లో వెనుక సీట్ వెనుక భాగంలో ప్రత్యేకంగా అర ఏర్పాటు చేసి దానిలో గంజాయి పాకెట్స్ ను అమర్చి ఈ విధంగా గంజాయిని కారులో లాతురుకు విక్రయానికి రవాణా చేస్తున్నరని వెల్లడించారు. వీరివద్ద నుండి 102 కేజీల ఎండు గంజాయిని, రవాణాకు ఉపయోగించిన కార్, 4 మొబైల్ ఫోన్స్‌ని స్వాధీనం చేసుకొని, పట్టుకున్న గంజాయి మార్కెట్ విలువ 28,90,000ఉంటుందని అధికారులు మీడియాకు వెల్లడించారు. దాడుల నిర్వహణలో సీఐలు సర్వేశ్వర్, ఎస్‌ఐ కరీం హెడకానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుదీర్, హరీష్, వెంకటేష్, హన్మంతరావులు పాల్గొన్నారు.

# కారు ఢీ కొని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికురాలి మృతి



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ మున్సిపల్ పరిధిలోని కెఎస్ఎం డాబాల వద్ద కారు అతివేగంతో రావడంతో రోడ్డు ప్రమాదం బుధవారం జరిగింది. కారు ఢీకొనడంతో అక్కడే పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికురాలు కవిత అక్కడికక్కడే మృతి చెందింది.

# అదనపు జిల్లా జడ్జి అదుపు నీరజకు ఘన సన్మానం





కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా పని చేసి అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతిపై కరీంనగర్ వెళ్లిన ఎ.నీరజను కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ నీరజ సేవలను కొనియాడారు. తొలుత బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్ స్వాగతం పలికిన ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, కోశాధికారి సాహు సంతోష్ లాల్, మహిళా ప్రతినిధి ఏ.మనోరమ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ, లావణ్య తదితరులు ఉన్నారు. నీరజను న్యాయవాదులు అనుబ్రోలు రామ్ ప్రసాద్, లక్కినేని సత్యనారాయణ, జి.శాంత, జి.కాంతయ్య, ఏ.మహాలక్ష్మి, నల్లమల ప్రతిభ, జి.శిరీష, రామస్వేత, సాహితీరాజు, తదితరులు సన్మానించారు. సన్మాన గ్రహీత జడ్జి నీరజ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకరించిన న్యాయవాదులు, న్యాయమూర్తులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లందులో 10 మంది నామినేషన్ ఉపసంహారణ

**– బరిలో 20 మంది అభ్యర్థులు.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – బుధవారం నామినేషన్ ఉపసంహరణ తేదీ ముగియడంతో ఇల్లందు స్వతంత్ర అసెంబ్లీ అభ్యర్థులు పదిమంది ఉపసంహరించుకోగా 20 మంది బరిలో ఉన్నారు. ఉపసంహరించుకున్న వారిలో సూర్నపాక నాగేశ్వరరావు, వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, మంగీలాల్ వాంకుడోత్, భూక్యా మంగీలాల్, నమోదర్‌కుమార్ అంగోత్, గుండబోయిన నాగమణి, మోహన్.జి, హరికిషన్, భూక్యా స్రవంతి, సురేందర్ పూనెం వున్నారు. బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, కాంగ్రెస్ పార్టీ నుండి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న కోరం కనకయ్య, బిజెపి పార్టీ అభ్యర్థిగా రవీంద్రనాయక్, సిపిఎం పార్టీ అభ్యర్థిగా దుగ్గికృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా మోకాళ్ళ కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ నుండి బాదావత్ ప్రతాప్, స్వతంత్ర అభ్యర్థులుగా జార బిక్షం, చీమల వెంకటేశ్వర్లు, ప్రజాపందా పార్టీ మద్దతుతొ గుమ్మడి అనురాధ, ప్రజా ప్రతిఘటన మద్దతుతో మూతి మూతక్కలు మరో 9 మంది స్వతంత్ర అభ్యర్థులుగానే నామినేషన్ వేశారు. దీంతో బ్యాలెట్ పత్రం నిడివి చాలా పెద్దగా ఉండే అవకాశం ఉంది. బ్యాలెట్ పై లేక ఈవీఎంపై ఓటు వేసేటప్పుడు కొంతమంది స్త్రీ పురుషులలో చదువు రాని వాళ్ళు ఓటు ఎలా వేయాలో తెలియని వాళ్ళు తెలిసిన వారు బ్యాలెట్ చాలా పొడవుగా ఉండడంతో ఆత్రుతతో వేసిన కొన్ని ఓట్లు మురిగిపోయే ప్రమాదం కూడా ఉండవచ్చని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. ఈవీఎంలో తాము అనుకున్న వారు ఎక్కడున్నారో చూడ్డానికి కొంత సమయం పడుతుందన్నారు. నడి వయసు వారు ముసలివారు కొంత తికమకపడే అవకాశం ఉంటుందని ప్రజలు రాజకీయ నాయకులు భావిస్తున్నారు.

# స్థానికుడు కావాలా... స్థానికేతరులు కావాలా

- అభివృద్ధి ప్రజల ఆశీర్వాదమే నన్ను గెలిపిస్తుంది
- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని నేను
- గూడెం అభివృద్ధికి సాయశక్తులకు కృషి చేశా
- చివరి రక్తం బొట్టు వరకు ప్రజాసేవకే నా జీవిత అంకితం
- రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎన్నికల ప్రచారంలో వనమా, కోనేరు, ఎడవల్లి







**సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్)** – తాను లోకల్ అని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని...స్థానికుడు కావాలా.. స్థానికేతరులు కావాలో ఓటర్లు నిర్ణయించుకోవాలని కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ కోనేరు సత్యనారాయణ, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణలు సూచించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సుజాతనగర్ మండల పరిధిలోని మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గరీబుపేట సెంటర్, ఎస్సీ కాలనీ లక్ష్మీపురం తండా, నిమ్మలగూడెం, పాత నిమ్మలగూడెం, కోమటిపల్లి, సీతంపేట బంజర, సీతంపేట, రాంజీ తండా, రెడ్డిపాలెం, చింతల్ తండా, మర్రితండ, హరిజన తండా, మాల బంజరలలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో వనమాకు మహిళలు ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ప్రజలు డబ్బు వాయిద్యాలు నృత్యాలు బాణాసంచా మధ్య వనమాను గ్రామాలకు తోడుకొని వెళ్లారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభలో వారు మాట్లాడుతూ గూడెం అభివృద్ధి తనతోనే సాధ్యమని అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సహకారంతో సాయశక్తుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. చివరి రక్త బొట్టు వరకు ప్రజాసేవకే తన జీవితం అంకితమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు కావాలా అందుబాటులో ఉండని నాయకులు కావాలో నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రజాసేవకే అంకితమైన స్థానిక నాయకుడు వనమా వెంకటేశ్వరరావు ఆవాలు స్థానికేతర్లు కావాలో నిర్ణయించుకోవాలన్నారు. ఈ మట్టిలోనే పుట్టిన వనమా వెంకటేశ్వరరావు ఈ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రజల వెన్నంటి ఉంటూ మరి బాగోగులను చూస్తూ సమస్యలను పరిష్కరిస్తూ కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత వనమాకే దక్కుతుందన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వనమా గెలుపే ధ్యేయంగా పనిచేస్తా

- 500 బృందంతో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మిట్టపల్లి కిరణ్
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాభీష్టానికి అనుగుణంగా సీఎం కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాటం చెప్తారని జీఎస్సార్ ట్రస్ట్ కొత్తగూడెం అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ స్పష్టం చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలు పంచాయతీలు, వార్డులకు సంబందించిన తన అనుచరులతో కలసి ఎంపి వద్దిరాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో ఆయన జాయిన్ అయ్యారు. ఈ సందర్బంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర కిరణ్ అనుచర బృందానికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్బంగా మిట్టపల్లి కిరణ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచేలా సీఎం కెసిఆర్ మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు దీమా కల్పించేలా 5 లక్షల జీవిత బీమా, అర్హులైన మహిళలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా హామీ ఇచ్చారన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, అగ్రవర్ణ పేదల కోసం రెసిడెన్షియల్ స్కూల్ లు, దశల వారిగా అయిదు వేల రూపాయల ఆసరా పెన్షన్ల అందచేత, రైతు బంధు ఆర్థిక సహాయాన్ని 15 వేలకు పెంచడం, ఆరోగ్య శ్రీ కింద పదిహేను లక్షలకు గరిష్ట పరిమితి పెంపు వంటి ప్రజా శ్రేయస్సు కోరే హామీలను మేనిఫెస్టో లో పొందుపర్చారని అన్నారు. దివ్యాంగులకు సైతం 6016 రూపాయలకు పెన్షన్ ను పెంచే విధంగా హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మానవీయ కోణంలో సంక్షేమ పతకాలను అమలు చేస్తూ తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందని స్పష్టం చేసిన కిరణ్ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం అభివృద్ధికోసం అనుక్షణం ప్రజల్లో ఉంటున్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం 30 తారీకు వరకు తన యూత్ సభ్యులతో కలిసి అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఎవరెన్ని కుటిల రాజకీయాలతో కొత్తగూడెంలో వనమా గెలుపును ఎవరు అడ్డుకోలేరని రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా గెలుపు, సీఎంగా మూడోసారి కెసిఆర్ ప్రమాణస్వీకారం చేయడాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు.

# ఓటు వేసి గెలిపించాలని ప్రార్ధన



- కూనంనేనికి అడుగడుగునా బ్రహ్మరధం
- అరచకాలకు కాలం చెల్లనుంది – కూనంనేని

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సాధారణ ఎన్నికల్లో భాగంగా సిపిఐ మిత్రపక్షాల ప్రచారం జోరందుకుంటోంది. రండి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులను ప్రార్ధిస్తున్నారు. ఎన్నికల్లో భాగంగా సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిజేఎస్ ఉమ్మడి అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ఎటు చూసిన ఎర్రజెండాలు, కాంగ్రెస్ జెండాలు, టిజేఎస్ జెండాలతో కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు విన్యాసాలు చేస్తున్నారు. గ్రామాలు, తండాలు, గూడేలు అనే తేడా లేకుండా ప్రజల మనిషి కూనంనేని గెలుపుని కాంక్షిస్తూ స్వాగతం పలుకుతున్నారు. బుధవారం పాల్వంచ పట్టణంతో పాటు చుంచుపల్లి మండలంలో చుంచుపల్లి తండాతో పాటు పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఓపెన్ టాప్ జీప్ నుండి కూనంనేని ప్రజలు అభివాదం చేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి వీరతిలకం దిద్ది హారతులు పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అరాచకపాలనకు కాలం చెల్లనుందన్నారు. ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగించే అరాచక మూకలను ఈ నియోజకవర్గం నుండి పంపేయక తప్పదని, వీరి వల్ల ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్నుండీ వనమా కుటుంబం ప్రజలను పీడిస్తూనే ఉందని, ఎందరో అమాయకులు బలైపోయారని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఒంటెద్దు పోకడలతో పాలన సాగిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అరాచక మూకల చేతుల్లో నుండి నియోజకవర్గాన్ని రక్షించే వారి వైపు చూస్తున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రం లోని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ధనాన్ని లూతీ చేస్తూ జేబులు నింపు కుంటున్నారని, కాజేసి డబ్బులను ఎన్నికల్లో ఖర్చు చేసి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. లక్షల కోట్ల రూపాయల బ్యాంకు ‘అప్పులను బిజేపి అనుకూల శక్తులకు మాఫీ చేస్తూ ప్రజలపై పరోక్ష భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు దేవిప్రసన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతూ కోటాను కోట్లు కాజేసి ఎన్నికల్లో ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రలాబోలకు గురిచేస్తూ డబ్బు ఎదజల్లి ఆకర్షిస్తున్నారని, కానీ ప్రజలు వారిని నమ్మె పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలు ఇచ్చిందని, వాటిని తూచా తప్పకుండా అమలు చేయనుందన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం, టిజేఎస్ బలపరచిన సిపిఐ ఉమ్మడి అభ్యర్థి ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేనితో పాటు ఎన్నికల ప్రచార బృంధం పలు ప్రాంతాల్లో వ్యాపారులను, చిరువ్యాపారులను, కార్మికులను, ఉద్యోగులను కలిసి ఓటు వేసి గెలిపించాలంటూ కోరుతున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి నాయకులు సాయిబాబా, నర్సింహారావు, నరేంధర్, కర్నాటి వేణు, మన్నె వెంకన్న, దేవి ప్రసన్న, వాసిరెడ్డి మురళీ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.





